**CENTRAL BOARD OF SECONDARY EDUCATION**

**TELUGU TELANGANA (189)**

**CLASS XII (2026– 2027)**

**SAMPLE QUESTION PAPER**

**TEXT BOOK - SHUBHODAYAM**

**Time : 3 hours** **Marks : 80**

**General Instructions:**

1. This Question paper contains 4 sections. A, B, C ,D and E. All Questions are compulsory and to be written in answer sheet only.

2. Section A has 3 Questions. Attempt 3 Questions. (15 marks)
3. Section B has 2 Questions with internal choice. Attempt two Questions. (10 marks)
4. Section C consists of long answer and short answer type questions from Poetry, Prose and Supplementary of Main Course Book. (33 marks)
5. Section D consists of long answer questions from literature. (10 marks)
6. Section E consists of dialogue writing and translation. (12 marks)

**సూచనలు :**

1. ఈ ప్రశ్నా పత్రం ఎ, బి, సి , డి మరియు ఇ అనే 5 విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. 'ఎ' విభాగంలో 3 ప్రశ్నలు ఉంటాయి , జవాబులు రాయాలి. (15marks)
3. 'బి' విభాగంలో వ్యాకరణంశాలకు సంబంధించిన 14 ప్రశ్నలు ఉంటాయి.పది ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. (10marks)
4. 'సి' విభాగం ప్రధాన వాచకానికి సంబంధించినది. ఇందులో పద్య, గద్య, ఉపవాచకము అను మూడు విభాగాల ప్రశ్నలు ఉంటాయి. ఇవి వ్యాసరూప, ఏకవాక్య రూప ప్రశ్నలుగా ఉంటాయి. (33 marks)
5. 'డి' విభాగము లో సాహిత్య చరిత్రకు సంబంధించిన వ్యాస రూప ప్రశ్నలు ఉంటాయి . (10 marks)
6. 'ఇ' సృజనాత్మక రచనకు సంబంధించిన సంభాషణా రచన మరియు అనువాదానికి సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. (12 marks)

## Section A (విభాగం- ఎ)

**1.కింది గద్యాంశాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1=5**

ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేసే విధంగా ప్రకృతి మన బతుకులను తీర్చిదిద్దింది. ప్రకృతి ఆ విధంగా అపరిమితమైన సహాయం చేసింది. దీన్ని అర్థం చేసుకోవడంలో విఫలమైనవాళ్లు ప్రకృతి చేస్తున్న సహాయం గురించి తెలుసుకోలేరు. సహాయం అందరికీ కావాలి. నేను స్వతంత్రుడిని అని చెప్పుకోగలిగే పరిస్థితి ఈ సృష్టిలో ఎవరికీ లేదు. అదే జీవన సౌందర్యం. కలిసిమెలిసి జీవించండి అని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. పెద్దలు, గురువులు సైతం అలా చెబుతుంటారు. ప్రతి జీవి శరీరంలో జీవకణాలు ఉంటాయి. అవి సమయోజనీయతతో సమన్వయంతో కలిసి ఉండకపోతే ఘర్షణ ఏర్పడుతుంది. ఫలితంగా సమతుల్యత లోపించి అనారోగ్యం పాలవుతామని శాస్త్రీయంగా నిరూపణ అయింది. అవి సవ్య, అపసవ్య దిశలలో కలిసి శరీరం సంకేతాలకు అనుగుణంగా సాగుతుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఆరోగ్యం బావుంటుంది. లేకపోతే వ్యాధులకు గురవుతాం. ఒకరికొకరు సహాయం చేసుకోవడం, పరోక్షంగా ఎవరికి వారు సహాయం చేసుకోవడమే. ఈ రహస్యం తెలియని వాళ్లు ప్రతిదానికీ గొడవ పడతారు. కక్షలు, కార్పణ్యాలు, పంతాలు, పట్టింపులు లాంటి చెడ్డ భావాలతో మనసును కలుషితం చేసుకొని బతుకుతుంటారు. ఆత్మాభిమానం అనే పేరుతో భీష్మించుకుని ఉంటారు. మనకు ఇంకొకరితో పనేముందని గిరి గీసుకుని బతుకుతుంటారు. ఇది ఎవరికి వారు చేసుకునే ఎనలేని నష్టం. దీనివల్ల వారు భౌతికంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా నిస్సహాయులుగా మిగిలిపోతారు. ప్రకృతితో, సృష్టితో క్రమక్రమంగా సంబంధాలు తెగిపోయి, ఒంటరివాళ్లయిపోతారు. ఇంకొందరు సహాయం చెయ్యకపోగా, ఇతరుల మనసులను పనిగట్టుకుని గాయపరుస్తుంటారు. ఇందులో లేశమాత్రమైనా సందేహం లేదు. వారు ప్రకృతికి, సృష్టికి వ్యతిరేకంగా జీవిస్తున్నవాళ్లు, నిక్కచ్చిగా నిందలతో, అననుకూల ఆలోచనలతో, పాలలాంటి బతుకులో విషం కలుపుకొంటూ ఉంటారు.

**ప్రశ్నలు:**

I. సహకార భావన లోపించిన వ్యక్తులలో కనిపించే ప్రధాన లక్షణం ఏమిటి ?

A) సృజనాత్మకత B) ఆత్మవిశ్వాసం

C) నాయకత్వ లక్షణాలు D) కక్షలు, పంతాలు, అహంకారం

II. ప్రతి జీవి శరీరంలో ఏమి ఉంటాయి?

A) జీవకణాలు B) సమతుల్యత

C) ఆరోగ్యం D) అనారోగ్యం

III. ఈ గద్యాంశంలో బతుకును దేనితో పోల్చారు?

A) అమృతంతో B) పెరుగుతో

C) పాలతో D) మీగడతో

IV. 'కలిసిమెలిసి జీవించండ'ని ఘోషిస్తున్నవి ఏవి?

A) వేదాలు B) శాస్త్రాలు

C)పురాణాలు D) ఇతిహాసాలు

V. అందరికీ కావలసింది ఏది?

A) సహాయం B) స్నేహం

C) బంధుత్వం D) ఆప్యాయత

**2. కింది పద్యాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5×1=5**

కొత్త బిచ్చగాడు పొద్దెరుగనట్లు -
ఎందుకే ఈ వేళ కూస్తున్నావు.
ఏడాదిపాటు సాగిన మౌనవ్రతానికి
ఉద్యాపన చేస్తున్నావా ?
ఔను మరి
నువ్వు నోరుమూసుక్కూర్చుంటే-
ఎవరు నిన్ను గుర్తిస్తారు ?
మా కవులు ఆవాహనం చేసుకోవడం తప్ప -
చిలుకలా, హంసలా, నెమలి లా
ఏ దేవుళ్లు నిన్ను వాహనం చేసుకొంటారు ?
నల్లనివాళ్ల బ్రతుకు ఎప్పుడూ
ఈ సమాజంలో ఇంతే:

**ప్రశ్నలు:-**

I. సమాజములో వీరి బతుకు ఇంతే !ఎవరు వారు ?

A. పక్షులు B. జంతువులు

C. నల్లని వాళ్ళు D. మంచివాళ్లు

II. ఈ కవితను రాసింది ఎవరు?

A. తిక్కన B.కనపర్తి రామచంద్రాచార్యులు

C .మోతుకూరి పండరీనాథరావు D. పరవస్తు చిన్నయ సూరి

III. మౌనవ్రతం ఎన్నాళ్లు సాగింది ?

A. ఏడాది B. ఆరు నెలలు

C. కొన్నాళ్ళు D. ఒక నెల

IV. దేవుడి వాహనం ఏది ?

A. నెమలి B. కాకి

C. కోకిల D. పావురం

V. ఉద్యాపన అంటే ఏమిటి ?

A. ఉద్యానవనం

B. ఉద్దీపన

C. ఉల్లాసం

D. ఉద్వాసన

**3) కింది గద్యాంశాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1=5**

తెలంగాణా ప్రాంతంలో ఊరూర ఉద్దండులైన సంస్కృతాంధ్ర పండితులున్నప్పటికిని వారు సభలలో సమావేశమై పరస్పర అవగాహన చేసుకునే అవకాశాలు బొత్తిగా లేకుండెను. రాజభాషయైన ఉర్దూ, ప్రాథమిక దశ నుంచి విశ్వ విద్యాలయ దశవరకు బోధనాభాష కావడంవల్ల తెలుగు భాషాభివృద్ధికి గొప్ప సంకట పరిస్థితి యేర్పడినది. ఆ రోజులలో హైదరాబాదు రాష్ట్రం ఒక ప్రత్యేకమైన ద్వీపకల్పముగా సిద్ధమై అక్కడ నివసించే ప్రజలను ఇతర ప్రపంచము నుండి వేరు చేసినది. అందుచేత గత శతాబ్దమునుంచి భారత స్వాతంత్ర్య ప్రాప్తివరకు అక్షరాస్యులైన ప్రజల సంఖ్య మిక్కిలి తక్కువగా ఉండెను. సంస్కృతాంధ్ర పండితులు కవులు గ్రాసవాసోదైన్యానికి గురియై పల్లెటూళ్ళలో కృశించిరి. కొద్దిమంది ఉర్దూ, ఫారసీ భాషలతో పరిచయం చేసుకొని ప్రభుత్వ ఆశ్రయముతో తమ పనులను నెరవేర్చుకొనిరి. ఈ విధంగా తెలుగు భాషా వికాసానికి తెలంగాణా ప్రాంతంలో గ్రహణము పట్టినది. ఈ పరిస్థితులలో తెలుగు భాషను ఆదరించి, ప్రోత్సహించినటువంటి సంస్థానాల కృషిని మనము మరచిపోవడానికి వీలులేదు. గద్వాల, వనపర్తి, ఆత్మకూరు సంస్థానాలను యీ సందర్భంలో ప్రశంసించవలసి ఉన్నది. ఆంధ్ర ప్రాంతానికి, తెలంగాణ ప్రాంతానికి ఒక విధంగా యీ సంస్థానాల ఆదరణ వలన సాంస్కృతిక సంబంధాలు పెంపొందినవి. ప్రతి సంవత్సరం ఆంధ్రప్రాంతమునుంచి కవులు, పండితులు వచ్చి యీ సంస్థానాలలో సన్మానము పొందేవారు. ఇటువంటి వారిలో తిరుపతి వేంకటకవులు కూడ ముఖ్యులు. ఈ అవధానులు ఆనాడు తెలంగాణా ప్రాంతానికి, ఆంధ్ర ప్రాంతానికి మధ్య భాషాపరమైన వంతెనలుగా ఉండినవి. వీనికితోడు కొన్ని నాటక సంఘాలు కూడ ఆంధ్ర ప్రాంతమునుంచి వచ్చి తెలంగాణా ప్రాంతంలోని కొన్ని పట్టణాలలో నాటకాలను ప్రదర్శిస్తుండేవి.

**ప్రశ్నలు:**

I. తెలంగాణ ప్రాంతాల్లో ఎక్కువగా ఎవరు కనబడుతారు?

A. ఉద్దండులైన సంస్కృతాంధ్ర పండితులు

B. ఆంధ్ర పండితులు

C. నవ్యాంధ్ర పండితులు

D. కన్నడ పండితులు

II. ప్రాథమిక దశ నుండి విశ్వవిద్యాలయ దశ వరకు బోధన భాషగా ఏముండేది ?

A. తెలుగు

B. ఉర్దూ

C. కన్నడ

D. సంస్కృతం

III. గత శతాబ్దము నుంచి భారత స్వాతంత్ర ప్రాప్తి వరకు ఎవరి సంఖ్య మిక్కిలి తక్కువగా ఉండెను ?

A. నిరక్షరాస్యులైన ప్రజల సంఖ్య

B. అక్షరాస్యులైన ప్రజల సంఖ్య

C. విద్వాంసులైన ప్రజల సంఖ్య

D. పైన తెలిపిన అందరూ

IV. ఏ సంస్థానాలను ప్రశంసించవలసి ఉన్నది ?

A. విజయనగరం కాకినాడ అమలాపురం

B. గద్వాల, వనపర్తి, ఆత్మకూరు

C. విజయనగరం, గద్వాల, కాకినాడ

D. గద్వాల, విజయనగరం, వనపర్తి

V. కొన్ని నాటక సంఘాలు ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి వేటిని ప్రదర్శించాయి ?

A. తోలుబొమ్మలాటలు

B. నాటకాలను

C. అవధానాలు

D. పద్య పఠనం

## Section-B (విభాగం – బి)

**4. కింది అలంకారాలకు సంబంధించిన ప్రశ్నలలో ఐదింటికి జవాబులు గుర్తించి రాయండి. 5×1=5**

I. 'పాపాయి నవ్వు వెన్నెల చందాన హాయిని గొల్పుచున్నది' ఇందులో ఉపమానాన్ని గుర్తించండి.

A. వెన్నెల

B .పాపాయి

C. పాపాయి నవ్వు

D.హాయిగొల్పుట

II. రాముని చేతిలో రావణాసురుడు మరణించాడు కదా! ధర్మము తప్పితే ఎంతటి బలవంతుడికైనా చావు తప్పదు. అలంకారం?

A. ఉపమాలంకారం

B క్రమాలంకారం

C. అతిశయోక్తి

D. అర్థాంతరన్యాసం

III. నన్నయ, తిక్కన ఆంధ్ర శబ్ద చింతామణి, నిర్వచనోత్తర రామాయణము రచించారు. ఇది ఏ అలంకారము?

A. అతిశయోక్తి

B. క్రమాలంకారం

C. అంత్యానుప్రాసము

D. వృత్యానుప్రాస

IV. అర్థాంతరన్యాసాలంకార లక్షణం.

A. ఉపమాన ఉపమేయాలకు పోలిక చెప్పడం

B. ఉపమాన ఉపమేయాలకు అబేధం చెప్పడం.

C. సామాన్యాన్ని విశేషం చేతగాని, విశేషాన్ని సామాన్యం చేతగాని సమర్థించి చెప్పడం

D. ఉపమాన ఉపమేయాలకు బేధం చెప్పడం

V. నానార్థాల సంశ్రయం

A. అతిశయోక్తి

B. శ్లేష అలంకారం

C. అంత్యానుప్రాసము

D. వృత్యానుప్రాస

VI. గాలికి గడ్డపార కొట్టుకుపోయినదట.ఈ వాక్యమునందు గల అలంకారం ఏది?

A. ఉపమ అలంకారం

B. శ్లేష అలంకారం

C.అతిశయోక్తి D. రూపక

VII. క్రమాలంకార లక్షణాన్ని గుర్తించండి.

A. ఒక వస్తువుని గురించి గానీ ఒక సందర్భాన్ని గురించి గానీ ఉన్నదానికంటే ఎక్కువ చేసి చెప్పడం.

B. విశేష వాక్యాన్ని సామాన్య వాక్యం చేతగాని, సామాన్య వాక్యాన్ని విశేష వాక్యము చేతగాని సమర్థించడం.

C. పదాలను ఒక క్రమ పద్ధతిలో వాడి, క్రమ పద్ధతిలో ఉన్న పదాలతో సమన్వయం చేయడం.

D. ఒక వస్తువు ధర్మాన్ని వేరే వస్తువులో ఆరోపించడం.

**5. కింది ఛందస్సుకు సంబంధించిన ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి. 5×1=5**

" ధనపతితో దరిద్రునకు దత్వ విదుండగు వానితోడ మూ "

I. పై పద్య పాదం ఏ లక్షణానికి చెందినది?

A. ఉత్పలమాల B. సీసము

C. ఆటవెలది D.చంపకమాల

II. పై పద్య పాదంలో యతి మైత్రి చెందు అక్షరాలు ఏవి?

A. ధ - త్వ B. న - త్సం

C. ధ-ద D. ర - స

III. పై పద్య పాదంలోని గణాలు ఏవి ?

A. మ స జ స త త గ B. భ ర న భ భ ర వ

C. స భ ర న మ య వ D. న జ భ జ జ జ ర

IV. మత్తేభ పద్యంలోని యతి స్థానం రాయండి ?

A. 10 B. 11

C. 13 D. 14

V. ఈ క్రింది వానిలో ఇంద్రగణాలకు సంబంధించి సరైన సమాధానం ఏది?

A. చంపకమాల B. ఇంద్రాగణాలు 6

C. ఇంద్రాగణాలు 4 D. ఇంద్రాగణాలు 2

VI. తేటగీతి పద్యంలో మొత్తం ఎన్ని గణాలు ఉంటాయి ?

A. 6 B. 10

C. 8 D. 5

VII. ఆటవెలది పద్యంలో ఏఏ గణాలకు యతి చెల్లుతుంది?

A. 1-4 గణాల మొదటి అక్షరాలకు B. 1-5 గణాల మొదటి అక్షరాలకు

C. 1-3 గణాల మొదటి అక్షరాలకు D. 1-2 గణాల మొదటి అక్షరాలకు

## Section-C విభాగం – సి

**6. కింది పద్యాలలో ఒకదానికి అన్వయ క్రమంలో ప్రతిపదార్థాలు రాయండి.** **1 × 6 = 6**

A) భరతకులంబు ధర్మమును బాడియు సత్యముఁ బొత్తుఁ బెంపునుం
గరుణయుఁ గల్గి యుండు ననఁగా నుతిఁ గన్నది; యందు సద్గుణో
త్తరులరు నీవు నీ యనుఁగుఁ దమ్ముఁడు నీ; తనయుల్ యశోధురం
ధర శుభ శీలు; రీ సుచరిత క్రమ మిప్పుడుఁ దప్పనేటికిన్!

**లేదా**

B) గగనధునీ నిపాతము జగత్ప్రభుఁడైన త్రిలోచనుండు స
ర్వగుఁడు సహింపఁజాలు ననవద్య తపోమహిమన్ బ్రసన్నుఁ జే
యఁగఁదగు, నాతనిం; గరుణ నాతఁడు మేలని పల్కినన్ సురా
పగ తదుదగ్ర మస్తకముపైఁ బడుఁ దత్ప్రణమంద భూవరా !

**7. కింద ఇచ్చిన ప్రశ్నలలో ఒకదానికి 100 పదాలలో సమాధానం రాయండి.** **1 × 5 = 5**

I. గంగా ప్రవాహ వృత్తాంతాన్ని వివరంగా రాయండి.

II. శ్రీకృష్ణుడు జరిపిన రాయబార ఘట్టాన్ని వివరించండ్.

**8. కింద ఇచ్చిన ప్రశ్నలలో మూడింటికి ఏకవాక్య సమాధానాలు రాయండి.** **3 × 1 = 3**

I. గంగకు గల మరొక పేరు ఏమిటి?

II. కనపర్తి రాసిన కోకిల కవిత ఏ కావ్యం లోనిది ?

III. శాంత శూరులు ఎవరు ?

IV. ధవళ పారావతం అంటే ఏమిటి?.

V. భగీరథుడిని ఎవరు ఆశీర్వదించారు?

VI. కృష్ణుడు రాయబారిగా వచ్చి ఎవరికి హితవచనాలు చెప్పారు?

**9. కింద ఇచ్చిన ప్రశ్నలలో రెండింటికి 100 పదాలలో సమాధానాలు రాయండి.** **2×5=10**

I. కాకి మృగాన్ని రక్షించిన విధమును తెలియజేయండి.

II. తెలుగు సాహిత్య చరిత్రలో తెలంగాణ ప్రాంత విశిష్టత ఎట్టిది ?

III. ప్రపంచములో రాబోయే పరిణామాలను రచయిత ఏ విధముగా ఊహిస్తున్నాడు ?

IV. సృజనాత్మకత గురించి రచయిత అభిప్రాయం ఏమిటి ?

**10. కింద ఇచ్చిన ప్రశ్నలలో మూడింటికి ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.** **3×1=3**

I.చిన్నయసూరి జన్మస్థలమేది?

II. “నాకే గనుక అధికారముంటే నిఘంటువుల్లోంచి అసాధ్యమనే పదాన్ని తీసేస్తాను” అన్నది ఎవరు?

III. “మీజాన్” పత్రిక ఎవరి సంపాదకత్వంలో వెలువడింది ?

IV. సృజనాత్మకత ఎక్కడి నుండి ప్రభవిస్తుంది?

V. ‘వింగ్స్ ఆఫ్ ఫైర్’ పుస్తక రచయిత ఎవరు?

VI. మానవునికి మాత్రమే లభించిన అద్వితీయ బహుమానం ఏది?

11. **కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>ఒకదానికి</u> 120 పదాలలో జవాబు రాయండి.** **1×6=6**

I. ముద్దురామకృష్ణయ్య గారి సంకల్పం తెలుపండి.

II. ముద్దు రామకృష్ణయ్య సముద్ర అనుభవాలు వివరంగా రాయండి.

## Section-D విభాగం - డి

**12. ఈ క్రింది ప్రశ్నలలో <u>రెండింటికి</u> 100 పదాలలో సమాధానాలు రాయండి.** **2×5=10**

I. అల్లసాని పెద్దన కవితా శైలిని తెలుపండి.

II. దాశరధి కృష్ణమాచార్యుల సాహిత్య రచన గురించి వివరించండి.

III. శ్రీ శ్రీ గారి మహాప్రస్థానము గురించి వివరించండి.

IV. ధూర్జటి విరచిత శ్రీకాళహస్తి మహత్యంలోని భక్తితత్వాన్ని వర్ణించండి.

## Section-E విభాగం – ఇ

**13. ఏదైనా ఒకదానికి సంభాషణ రాయండి.** **1×6=6**

I. ఆదాయ పత్రం జారీ కొరకు విజ్ఞాపన చేయడానికి వెళ్ళినప్పుడు అధికారితో సంభాషణను కింది ఆధారాలతో రాయండి.

(ఆదాయపత్రం - దరఖాస్తు - జతపరచు - తహసీల్దార్ - ఉపకార వేతనం)

II. మీ కళాశాల ఉత్సవం గురించి పత్రికా విలేఖరితో ఫోన్లో వివరించే సంభాషణను కింది ఆధారాలతో రాయండి.

(కళాశాల వార్షికోత్సవం - కలం, కాగితం - ఉత్తేజకరం - బహుమతులు - పాటలు - నృత్యాలు)

14. **ఆంగ్లములో ఇవ్వబడిన ఈ కింది అంశాన్ని తెలుగులోకి అనువదించండి.** **1×6=6**

Once upon a time, there was a poor woman who lived in a small village. She had a son, and they had very little to eat. One day, while gathering firewood in the forest, the woman found a small pot. It looked old but beautiful. As she touched it, a voice said, “This is a magic pot. It will cook anything you wish for.”Excited, she rushed home and told her son. They both decided to try it. The woman said, “Cook me a big meal.” The pot began to bubble and cook a wonderful feast with rice, vegetables, and meat. They ate until they were full.But the woman made a mistake. She told the pot, “Cook more food.” The pot began to cook more and more, and soon their house was filled with food, enough to fill the whole village. The woman cried, “Stop! Stop!” but the pot didn’t listen. It kept cooking, and food spilled everywhere. Finally, the woman remembered that the magic pot needed to be told to stop. She said, “Stop cooking!” and the pot

stopped. From then on, the woman used the magic pot wisely, always remembering that with great power comes great responsibility. **Moral: Use your gifts wisely, or they might cause more harm than good.**

**** ****